క్లుప్తంగా

ముగిసిన మహాలక్ష్మి యాగం

మోతీనగర్: మోతీనగర్ కమ్యూనిటీహాల్‌లో ఎంసీహెచ్‌ఎస్ మాజీ అధ్యక్షుడు నలమాల్పు అంజిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మహాలక్ష్మి యాగం సోమవారం ముసిగింది. ఈ సందర్భంగా వేదపారాయణం, మహాలక్ష్మి మూల మంత్ర హారం వంటి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదాన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భరద్వాజ విద్యా పీఠం వ్యవస్థాపక అధ్యక్షుడు లక్ష్మీనరసింహ శర్మ, ఎంసీహెచ్‌ఎస్ ప్రధాన కార్యదర్శి కేబీ రామకృష్ణ, సభ్యులు శ్రీదేవి, కంచర్ల శ్రీనివాస రావు, గాంధీ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బూట్ల పంపిణీ



బూట్లు పంపిణీ చేస్తున్న ప్రేమ్‌కుమార్ తదితరులు

మోతీనగర్: ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం అల్లాపూర్ డివిజన్ పర్వత్‌నగర్‌లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బూట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ... విద్యార్థులకు కనీసవ వసతులు కూడా అందించకపోవడం చూసి మనసు కలిచి వేస్తోందన్నారు. స్థానిక ఎమ్మెల్యే, కార్పొరేటర్, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు కనీసం ప్రభుత్వ పాఠశాలల వైపు కన్నెత్తి చూడకపోవటం శోచనీయమన్నారు. రాబోయే రోజుల్లో కూకట్‌పల్లిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యకరమంలో మేడ్చల్ జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షుడు పులిగొల్ల శ్రీనివాస్ యాదవ్, అల్లాపూర్ డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ పులిగొల్ల శ్రీలక్ష్మీ, నాయకులు భాను, అభిషేక్, రామకృష్ణ, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కళ్లద్దాల అందజేత

కూకట్‌పల్లి: ముమ్మారెడ్డి ప్రేమకుమార్ చారిటుబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ తొమ్మిదేళ్ల సుపరిపాలనను పురస్కరించుకొని ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కంటి పరీక్షలు చేసుకున్న వారికి సోమవారం కేపీహెచ్‌బీ 4వ ఫేజులో కళ్లద్దాలు అందజేశారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు పన్నాల హరీష్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని పేమకుమార్‌ను అభినందించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సుగుణ చౌదరి, పద్మయ్య, వినోద్, ఎస్‌కే శ్రీనివాస్,డిగంధం రాజు, ప్రీతంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరిస్తా..



సంగీతనగర్‌లో సమస్యలను అడిగి తెలుసుకంటున్న కార్పొరేటర్


కూకట్‌పల్లి: డివిజన్‌లోని సంగీతనగర్‌లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కారానికి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ పాద యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సమస్యల పరిష్కారానికి అన్ని విభాగాల అధికారులతో పర్యటిస్తున్నట్లు తెలిపారు. ఎవరికి ఎటువంటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంతోష్, ప్రభాకర్, శివ, నూనె రాజు, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

బోర్‌వెల్ మరమ్మతు పనుల పరిశీలన

మోతీనగర్: అల్లాపూర్ డివిజన్‌లోని శివాజీనగర్‌లో బోర్‌వెల్ మరమ్మతు పనులను సోమవారం కార్పొరేటర్ సబిహా బేగం పరిశీలించారు. పనులను త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకొచ్చారు. సాధ్యమైనంత త్వరగా సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఎల్లం, బాలయ్య, తులసి, కేవీ టేలర్, లింగం, గీత, సునీత, వసంత తదితరులు పాల్గొన్నారు.

హరిత భారత్ ర్యాలీ

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి శ్రీ చైతన్య హైస్కూలులో స్మార్ట్ లివింగ్ కార్యక్రమంలో భాగంగా హరిత భారత్ అంశంపై విద్యార్థులు సోమవారం ర్యాలీ నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సునీల తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీ చైతన్య యాజమాన్యం విద్యార్థుల్లో సామాజిక స్పృహ కలిగించే కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దడమే తమ సంస్థ ఉద్దేశమన్నారు. విద్యార్థులతో మొక్కలు నాటించి హరిత భారత్ గురించి అవగాహన కల్పించామన్నారు. ఏజీఎం శివరామకృష్ణ, ఆర్‌ఐ పద్మజ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



హరిత భారత్ ర్యాలీలో పాల్గొన్న శ్రీ చైతన్య విద్యార్థుల ర్యాలీ

పాదయాత్రగా వెళ్తున్న ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న మహిళలు



బాలానగర్ డివిజన్‌లో ఇంటింటికీ వెళ్లి సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే



సమస్యలు తెలుసుకుంటూ.. పరిష్కారం చూపుతూ..

- బాలానగర్ డివిజన్ నుంచి రెండో ఫేజ్ పాదయాత్ర షురూ
- ఇంటింటికీ వెళ్లి ప్రజలను పలకరించిన ఎమ్మెల్యే
- నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసుకున్నామని వెల్లడి

ముందుకు సాగిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



పింఛన్ వస్తుందా.. లేదా అని ఓ వృద్ధురాలిని అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

బాలానగర్: 'ప్రజల వద్దకే మన ఎమ్మెల్యే'రెండో ఫేజ్ పాదయాత్ర సోమవారం బాలానగర్ డివిజన్‌లో ప్రారంభమయ్యింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుంటూ... ఆ సమస్యలను పరిష్కరించాలంటూ.. అధికారులకు అక్కడికక్కడే ఆదేశాలు ఇస్తూ ముందుకుసాగారు. డివిజన్ పరిధిలోని ఫిరోజ్‌గూడ నుంచి స్థానిక కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డితో కలిసి బస్తీలు, కాలనీల్లో పర్యటించారు.

బాలానగర్‌లో ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టాం

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కూకట్‌పల్లి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశామన్నారు. ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టేందుకు బాలానగర్‌లో ఫ్లైఓవర్ బ్రిడ్జిని నిర్మించామని పేర్కొన్నారు. రోడ్లు, డ్రైనేజీ పనులను పూర్తి చేశామని తెలిపారు. నీటి కష్టాలను తీర్చామని పేర్కొన్నారు.

పింఛన్, 'డబుల్'ఇళ్లు ఇవ్వాలని ఎమ్మెల్యేకు వినతులు

పాదయాత్రగా వెళ్తున్న ఎమ్మెల్యేకు పలువురు పింఛన్లు, డబుల్ బెడ్రూమ్ ఇళ్ల ఇవ్వాలని సం వినతి పత్రాలు అందజేశారు. అక్కడే ఉన్న దివ్యాంగురాలు పద్మ సమస్యను ఆయన అడిగి తెలుసుకున్నారు. పద్మకు వెంటనే దివ్యాంగుల పింఛన్ మంజూరు చేయాలని అధికారులకు ఆదేశించారు. కొందరు మహిళలు తమ బస్తీ, కాలనీల్లో జరిగిన అభివృద్ధి గురించి ఎమ్మెల్యేకు చెప్పి కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ...



పాదయాత్రగా వెళ్తున్న ఎమ్మెల్యే ఫిరోజ్‌గూడలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించి స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సత్తెమ్మ, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ స్టిక్కర్లు అంటించిన కార్పొరేటర్



పాదయాత్ర రెండో ఫేజ్ సందర్భంగా సోమవారం **'నిత్యం నడిచే నాయకుడు, నియోజకవర్గానికి సేవకుడు, అభివృద్ధికే పట్టం కడదాం'** అనే నినాదాలతో కూడిన స్టికర్లను కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి ఇంటింటికీ అంటించారు. తాను కార్పొరేటర్‌నే అయినా పార్టీ కార్యకర్తనని పేర్కొన్నారు. సాధారణ కార్యకర్తలతో ఫిరోజ్‌గూడలో కార్యకర్తలతో కలిసి స్టిక్కర్లు అంటించడంతో నాయకల్లో ఉత్సాహం నింపింది.

రెండు చోట్ల ఓటు కలిగి ఉండొద్దు

- ఎలక్షన్ సూపర్‌వైజర్ సురేష్ చారి


మోతీనగర్: ఒక వ్యక్తి దేశంలో రెండు చోట్ల ఓటు కలిగి ఉండరాదని ఏదో ఒకచోట మాత్రమే ఉండాలని ఎలక్షన్ సూపర్‌వైజర్, ఎస్‌ఆర్‌పీ వడ్ల సురేష్‌చారి పేర్కొన్నారు. సోమవారం జీహెచ్‌ఎంసీ పరిధిలోని అల్లాపూర్ డివిజన్ పద్మావతినగర్‌లో రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సహకారంతో ఓటర్ నమోదుకు సంబంధించి ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సురేష్ చారి మాట్లాడుతూ... ఆర్‌డబ్ల్యూఏ సహకారంతో ఫొటోగ్రాఫ్, చిరునామా, వయసు ధ్రువీకరణ పత్రాలు, వంటి వాటిని జత చేసి నూతన ఓటర్‌గా పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండిన వారందరూ ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలని కోరారు. ఫారం-8 ద్వారా ఇతర ప్రాంతంలో ఓటరుగా ఉన్నవారు ఇక్కడ నమోదు చేసుకుంటే వారి మునుపటి ఈపీఐసీ కార్డును బీఎస్‌ఐ నంబర్‌కి సరెండర్ చేయాలని సూచించారు. ఒక వ్యక్తి దేశంలో రెండు చోట్ల ఓటు కలిగి ఉండరాదని తెలిపారు. కార్యక్రమంలో ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్ కృష్ణమూర్తి, పద్మావతినగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మహమ్మద్ జావిదుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



పద్మావతినగర్‌లో ఓటర్ నమోదుపై అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఆర్‌పీ సురేష్‌చారి

సీసీరోడ్డు పనులు ప్రారంభం

ఆల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని చంద్రమ్మ కాలనీలో రూ.7లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను సోమవారం కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. అదే విధంగా వర్షాకాలంలో రోడ్డుపై నీరు నిలువకుండా లెవెలింగ్ పాటించాలని సూచించారు.వీ కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, కాశీనాథ్‌యాదవ్, వెంకటేష్, శ్రీనివాస్, షౌకత్‌అలీ, మున్నా తదితరులు పాల్గొన్నారు.



చంద్రమ్మ కాలనీలో పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం



చేనేత దినోత్సవం సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్

ఆల్విన్‌కాలనీ: జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా సోమవారం ఆల్విన్‌కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ సోమవారం కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత సీఎం కేసీఆర్ మార్గనిర్దేశంలో చేనేత కార్మికుల సంక్షేమం, ఉపాధికి అనేక కార్యక్రమాలను చేపట్టామన్నారు. చేనేత వృత్తిపై ఆధారపడిన నేతన్నలను గుర్తిస్తూ వారి మగ్గాలను జియో ట్యాగింగ్ చేయటం, చేనేత మిత్ర నేతన్నలకు రుణమాఫీ వంటి పథకాలు ప్రవేశపెట్టి దేశానికే ఆదర్శంగా నిలిచారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సమ్మారెడ్డి, సీహెచ్ భిక్షపతి, కె.ప్రకాష్, పద్మయ్య, జానయ్య, పి.శివశంకర్, వి.విష్ణు, శంకరయ్య, నవీన్‌కుమార్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

నేడు సాంస్కృతిక, సాహిత్య ఉత్సవం

కూకట్‌పల్లి: కేపీహెచ్‌బీకాలనీ 6వ ఫేజులోని మెరిడియన్ స్కూల్ ఆవరణలో మంగళవారం ఉదయం 9.30 గంటలకు సాంస్కృతిక, సాహిత్య ఉత్సవం నిర్వహించనున్నట్లు హెచ్‌ఎం లలిత కేతవరపు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, పరిసర ప్రాంతవాసులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించాలి

జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

సాక్షి, మేడ్చల్ జిల్లా: ఈ నెల 15న కలెక్టరేట్ గ్రౌండ్‌లో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు సత్వరమే పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను తిలకించేందుకు వచ్చే వారితో పాటు ముఖ్య అతిథి, అధికారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సదుపాయాలు కల్పించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేసేందుకు వివరాలు సిద్ధంగా ఉంచాలన్నారు.

కృతజ్ఞత ర్యాలీ

మోతీనగర్: అల్లాపూర్ డివిజన్ వి.రామారావునగర్ సంక్షేమ సంఘం ఎన్నికల్లో అధ్యక్షుడిగా వెంకటయాదవ్, ప్రధాన కార్యదర్శిగా వెంకటరమణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సోమవారం కృతజ్ఞత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు వెంకటయాదవ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలి

సాక్షి, మేడ్చల్ జిల్లా: ప్రజావాణిలో వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు పూర్తిస్థాయిలో పరిశీలించి, సమస్యను ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను కూడా పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయన ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు ప్రజావాణిలో పలు సమస్యలకు సంబంధించిన 102 అర్జీలను అందజేశారు.

లబ్ధిదారుల ఎంపికపై కసరత్తు..!

తొలి విడతలో నియోజకవర్గానికి 300 మందికి

- బీసీ కుల వృత్తిదారులకు రూ.లక్ష ఆర్థిక సాయం
- బడానేతల సిఫారసుకు పెద్దపీట అంటూ ప్రచారం
- ఆర్థిక సాయం కోసం వచ్చిన దరఖాస్తులు 22,087

సాక్షి, మేడ్చల్ జిల్లా: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన బీసీకుల, చేతివృత్తిదారులకు రూ.లక్ష ఆర్థికసాయం పంపిణీకి అధికార యంత్రాంగం కసరత్తు చేస్తోంది. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా 24 మందికి సాయం అందించగా, ఆ తర్వాత మరో 120 మందికి కూడా రూ.లక్ష ఆర్థిక సాయం పంపిణీ చేశారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో మొత్తం దరఖాస్తులు 22,087 రాగా, తొలి విడతలో ప్రభుత్వం విడుదల చేయనున్న నిధులబట్టి ఒక్కో నియోజకవర్గానికి 300 మందికి సాయం అందించాలని భావిస్తున్నప్పటికీ, ప్రభుత్వం విడుదల చేసే నిధుల ఆధారంగా లబ్ధి చేకూరనుంది. ఇప్పటికే దరఖాస్తులను పరిశీలన చేసిన అధికారులు అర్హుల జాబితాపై కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. భారీగా దరఖాస్తులు రావడం.. అర్హుల ఎంపిక చేయడం అధికారులకు కత్తిమీద సాములా మారింది. దీంతో ఎవరికి ఆర్థిక సాయం దక్కనుందోనని ఆశతో దరఖాస్తుదారులు ఎదురుచూస్తున్నారు.

◆ జిల్లాలో వివిధ నియోజకవర్గాల పరిధిలో వేలాది దరఖాస్తులు వచ్చాయి. సర్కారు మార్గదర్శకాల ప్రకారం ఎంపీడీవోలు, పురపాలక కమిషనర్ల ఆధ్వర్యంలో సిబ్బంది క్షేత్రస్థాయిలోకి వెళ్లి దరఖాస్తుల పరిశీలన చేశారు. తొలుత 250 మంది రూ.లక్ష ఆర్థిక సాయానికి అర్హులని అధికారులు గుర్తించారు. ఈ జాబితాపై కొందరు ప్రజాప్రతినిధులు ఆగ్రహంతో ఉన్నట్లు తెలుస్తోంది. మరోమారు దరఖాస్తుల పరిశీలన చేయాలని అధికారులకు వారు సూచించినట్లు సమాచారం.

◆ **మార్గదర్శకాల ప్రకారమే..**

ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగానే ఆర్థిక సాయం అందనుందని అధికారులు చెబుతున్నారు. జిల్లా కలెక్టర్ నేతృత్వంలోని కమిటీ ఆధ్వర్యంలో లబ్ధిదారులను గుర్తించామని పేర్కొంటున్నారు. తొలి విడత ఆర్థిక సాయం పంపిణీకి చర్యలు చేపడుతున్నా.. వేలాది మంది దరఖాస్తుదారుల్లో ఎవరికి అదృష్టం వరిస్తుందోనన్న చర్చ సాగుతోంది.

◆ **సిఫారసు చేసిన వారికే..**

లబ్ధిదారుల ఎంపిక జాబితాపై అధికార యంత్రాంగం మల్లగుల్లాలు పడుతోంది. ఓ వైపు ప్రజాప్రతినిధుల ఒత్తిడితో.. వారు సూచించిన పేర్లను తొలి విడత జాబితాలో పొందుపరిచారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నేతలు సిఫారసు చేసిన వారికే ఆర్థిక సాయం అందనుందన్న ప్రచారం సాగుతోంది. వేలాది దరఖాస్తుల్లో అర్హులను గుర్తించడానికి అధికారులు తీవ్రంగా శ్రమించినా జాబితాల రూపకల్పనలో నేతల ప్రమేయం ఉన్నట్లు స్పష్టమవుతోంది. ఈ నేపథ్యంలోనే లబ్ధిదారుల జాబితా రూపకల్పన ఇంకా కొలిక్కిరాలేదని తెలుస్తోంది.

సమస్యలను పరిష్కరించాలని కమిషనర్‌కు వినతి



బాలానగర్: జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్‌ను సోమవారం జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్, ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఫతేనగర్ డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలను ఆయనకు వివరించారు. ప్రతి వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాలు జలమయమవుతున్నాయని తెలిపారు. చిన్నపాటి చెరువులను తలపించేలా రహదారులు మారుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా దీన్‌దయాల్ నగర్ బ్రిడ్జి ఎత్తు పెంచటం, నాలా పరివాహక ప్రాంతాల్లో రిటైనింగ్ వాల్ నిర్మించి లోతట్టు ప్రాంతాలు జలమయం కాకుండా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ పనులకు నిధులు మంజూరు చేయాలని కమిషనర్‌ను కోరారు. దీనికి సానుకూలంగా స్పందించి ఆయన వెంటనే తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారని తెలిపారు.

పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

బాలానగర్: బాలానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం ఫిరోజ్‌గూడలోని నల్లపోచమ్మ ఆలయం ఆవరణలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డా. చందర్ మాట్లాడుతూ.. ప్రజల చెంతకే వైద్యం వస్తుందన్నారు. ఆసుపత్రికి రాలేని వారి కోసం ఈ వైద్య శిబిరం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. బీపీ, షుగర్, ఇతర సాధారణ పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కళ్ల కలక సంబంధించిన మందులను స్థానికులకు అందజేశారు. సుమారు 200 మందికి పైబడి పరీక్షలు చేయించుకున్నారు.



నల్లపోచమ్మ అమ్మవారి ఆవరణలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో డాక్టర్ చందర్

గద్దర్ మృతి సమాజానికి తీరనిలోటు



గద్దర్ పార్థివదేహానికి నివాళులర్పిస్తున్న కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి: ప్రజా యుద్ధనౌక గద్దర్ మృతి తెలంగాణ సమాజానికి తీరని లోటని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. సోమవారం గద్దర్ పార్థివదేహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గద్దర్‌తో తనకు మూడు దశాబ్దాల అనుబంధం ఉందన్నారు. ఆయనను తరచూ కలిసేవాడినని అన్నారు. గద్దర్ ఈరోజు మన మధ్య లేకపోయినా ఆయన పాటల ద్వారా ఎప్పుడు మనతోనే ఉంటారని తెలిపారు.

◆ బీఆర్‌ఎస్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు మట్లాడుతూ... పీడిత ప్రజల పాటై.. మాటై.. ఆటై.. తెలంగాణ జానపద యోధుడై.. విప్లవమే తన నినాదమై కొనసాగిన కవి గాయకుడు గద్దర్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నానని అన్నారు. అదే విధంగా వివిధ పార్టీల నాయకులు గద్దర్ చిత్రపటాలకు అశ్రునివాళులర్పించారు. కొందరు నేతలు గద్దర్ అంతిమయాత్రలో పాల్గొన్నారు.



గద్దర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ నేత గొట్టిముక్కల వెంకటేశ్వరరావు



ఎమ్మెల్యే సీతక్కతో కలిసి గద్దర్ అంతిమయాత్రలో పాల్గొన్న సత్యం శ్రీరంగం



హస్మత్‌పేట చౌరస్తాలో నివాళులర్పించి మౌనం పాటిస్తున్న కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్